# అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

## ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 19: అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని, ఎన్నికల్లో ఆశీర్వదించాలని, అందరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కందాళ విస్తృతంగా పర్యటించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్‌తో కలిసి గ్రామాల్లో పర్యటించారు. తొలుత మండలంలోని ఆరెంపులలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారు విగ్రహం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, బండి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

### బోడియాతండా వాసులకు పరామర్శ

కూసుమంచి రూరల్, అక్టోబర్ 19: మండల పరిధిలోని బోడియాతండాకు చెందిన భూక్యా శ్రీను, గుగులోత్ వీరు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందాళ గురువారం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణు, జడ్పీటీసీ వరప్రసాద్, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

## వైన్‌షాపులో తనిఖీలు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 19: మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో ఉన్న వైన్‌షాపుల్లో గురువారం పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి తనిఖీలు చేశారు. తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డితో కలిసి ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. షాపులో ఉన్న స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు. స్టాక్‌కు, సేల్‌కు సరిపడా ఖచ్చితమైన లెక్కలు ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం డైలీ అకౌంట్ బుక్ రిజిష్టర్‌ను సైతం నిశితంగా పరిశీలించారు.

తనిఖీలు చేస్తున్న రిటర్నింగ్ అధికారి రాజేశ్వరి

## కాపర్ వైర్ చోరీకి విఫల యత్నం

కూసుమంచి(నేలకొండపల్లి), అక్టోబర్ 19: పొలాల వద్ద నిర్మానుష్య ప్రదేశాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైరు చోరీకి యత్నిస్తుంగా గ్రామస్తులు కేకలు వేయడంతో కారు వదిలి పరారైన ఘటన నేలకొండపల్లి మండలం ముఠాపురంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టీఎస్ 07 జీజే 4023 నెంబర్ గల ఎరుపు రంగు షిఫ్టు కారులో వచ్చిన దొంగలు నేలకొండపల్లి మండలం ముఠాపురం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫారం విద్యుత్ వైర్లు తొలగించి అందులోని కాపర్ వైరును ఎత్తుకొని వెళ్లేందుకు యత్నిస్తుండగా రైతులు శబ్దాలు విని వెళ్లి కేకలు వేయడంతో కారును వదిలి పారిపోయారు. రైతుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారులో రెండు సిమ్‌కార్డులు, ఒక సెల్‌ఫోన్ ఉన్నట్లు సమాచారం.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పోచారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కూసుమంచి రూరల్, అక్టోబర్ 19: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థించాలని ఆ పార్టీ నాయకులు సూచించారు. మండలంలోని పోచారం, కిష్టాపురం, తురకగూడెం గ్రామాల్లో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్.బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కందాళ ఆదేశాల మేరకు మేనిఫెస్టోలోని అంశాలను, పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి తిరిగి వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఆసిఫ్‌పాషా, బానోత్ రామ్‌కుమార్, ఎంపీటీసీ పుట్టా అంజయ్య, నాయకులు కె. వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

తిరుమలాయపాలెం, అక్టోబర్ 19: పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న అన్నారు. మండలంలోని బచ్చోడు, బచ్చోడుతండ, బీరోలు, మేడిదపల్లి గ్రామల్లో గురువారం జరిగిన పార్టీ బూత్ లెవల్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ లెవల్లో ఇంటింటికి వెళ్లి ఓటు ఆడగాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందిన ప్రతి వ్యక్తిని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ బోడ మంగీలాల్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జీలు కందాళ సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, స్టాలిన్‌రెడ్డి, దేవరం దేవేందర్‌రెడ్డి, ఆర్మీ రవి, వంచర్ల సత్యనారాయణరెడ్డి, బానోత్ బిక్షం, పరికపల్లి చంద్రశేఖర్, బండ్ల సురేశ్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరన్న

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కూసుమంచి(నేలకొండపల్లి), అక్టోబర్ 19: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని లక్ష్మీపురానికి చెందిన కాశిమళ్ల సంజయ్(30) నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని రైస్ మిల్లులో పనిచేస్తున్నాడు. రోజులానే గురువారం ఉదయం ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి మిల్లుకు వెళ్లుండగా సుర్దేపల్లిలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనక నుంచి ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. సంజయ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయుంటకొని **1). బట్టు మాధవి, వయస్సు : 33** సం॥లు, D/o: **బట్టు జోసెఫ్ @ బాబురావు, వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 20-10-49/A/1, ధంసలాపురం న్యూ కాలనీ, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా. **2). బట్టు క్రీస్తు, వయస్సు : 28** సం॥లు, D/o: **బట్టు జోసెఫ్ @ బాబురావు, వృత్తి :** విద్యార్థిని, **నివాసం :** ఇ.నెం. 20-10-49/A/1, ధంసలాపురం న్యూ కాలనీ, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనైనా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్రయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం ఖమ్మం జిల్లా ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో ధంసలాపురం రెవిన్యూ ధంసలాపురం న్యూ కాలనీ రోడ్ నెం. 12 నందు గల RCC Roof & A.C. Sheet Roof Building భాఅతీ స్థలం యుక్తముగా ఇ.నెం. 20-10-49/A/1గల మొత్తం విస్తీర్ణం : 99.00 చ॥గ॥ = 82.77 చ॥మీ॥ నిర్మాణ వైశాల్యం : R.C.C. Roof : 269.50 Sq.fts, A.C. Sheet Roof : 192.50 Sq.fts & R.C.C. Toilets : 27.40 Sq.fts అందుగల విద్యుత్ ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. : 8489/2022**గా గల అట్టి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **పడమర** : ఇతరుల ఖాళీ స్థలం, **ఉత్తరం** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **దక్షిణం** : ఇ.మ గారి ఇల్లు, ఇ.నెం. 20-10-50.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయుంటకొని **కంచర్ల సాయమ్మ, వయస్సు : 40** సం॥లు, W/o : **జాన్ @ జానీ, నివాసం :** గొల్లెనపాడు గ్రామము, వైరా మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనైనా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్రయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండలం **గొల్లెనపాడు** గ్రామపంచాయితీలో చేరిన **గొల్లెనపాడు** గ్రామ రెవిన్యూ రికార్డులో చేరిన నివేశన స్థలము **విస్తీర్ణము** చ॥గ॥ **296.66లు** ఇందుకు సరియగు చ॥మీ॥ **248.03లు** అందుగల ఇ.నెం. 2-57గా గల గృహము ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము : 462 Sq.Feet మరియు అట్టి గృహము ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము : 252Sq.Feet యొక్క వయస్సు : 05 సం॥లు వార్షిక అద్దె రూ. 6,000/-లు. **డాక్యుమెంట్ నెం. : 2459/2023**గా గల అట్టి స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలము హద్దులు : **తూర్పు** : కంచర్ల సైదులు గారి ఇల్లు (2-41) **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : కంచర్ల నాగులు గారి ఇల్లు (2-56), **దక్షిణం** : గ్రామ పంచాయితి రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

# 17 ఏళ్ల నిరీక్షణకు తెర

### ఎమ్మెల్యే కందాళ కృషితో భూ నిర్వాసితులకు అదనపు పరిహారం
### కొనసాగుతున్న కాలువ తవ్వకాలు
### ఆరువేల ఎకరాలకు అందనున్న సాగునీరు
### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

కూసుమంచి రూరల్, అక్టోబర్ 19: శ్రీరాంసాగర్ రెండో దశ కాలువ భూనిర్వాసిత రైతుల పోరాటం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కృషితో ఫలించింది. మూడు నెలల క్రితం నిర్వాసిత రైతులకు పరిహారం అందడంతో, ఎనిమిది గ్రామాల పరిధిలోని ఆరువేల ఎకరాలకు భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా సాగునీరం దించడానికి మార్గం సుగమమైంది.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మండలంలో శ్రీరాంసాగర్ రెండోదశ పథకానికి కాలువ తవ్వకాలు జరిగాయి. అప్పట్లో తమకు ప్రభుత్వం అందించే పరిహారం సరిపోదని లోక్యాతండా, కోక్యాతండాలకు చెందిన కొందరు నిర్వాసితులు కోర్టును ఆశ్రయించడంతో వారి భూముల్లో కాలువ తవ్వకాలు నిలిచిపోయాయి. రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో పాలేరు చెరువుపై ఎర్రగడ్డతండా వద్ద భక్తరామదాసు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి, తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల పరిధిలోని గ్రామాలకు ఎస్సారెస్పీ కాలుల ద్వారా సాగునీరందించింది. కాలువ తవ్వకాలు నిలిచిపోవడంతో మండల పరిధిలోని లోక్యాతండా, కోక్యాతండా, రావిచెట్టుతండా, గట్టుసింగారం, జుజ్జల్‌రావుపేట, గుర్వాయిగూడెం, కూసుమంచి, పెరికసింగారం తదితర గ్రామాల్లోని సుమారు ఆరువేల ఎకరాలకు సాగునీరు అందలేదు. దీనిపై భూ నిర్వాసితులతో పాటు, పైగ్రామాల రైతులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని ఆశ్రయించారు. కోర్టు కేసుపై సంబంధిత రైతులు, న్యాయవాదులతో చర్చించారు. పరిహారం విషయమై ఎమ్మెల్యే సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి తగిన పరిహారం అందేలా కృషిచేశారు. రైతులకు పరిహారం అందించడంతో వెంటనే కాలువ తవ్వకం పనులు కొనసాగుతున్నాయి. నాలుగు నెలల్లో పనులు పూర్తి కానుండడంతో సాగునీరు అందనున్నది. దీంతో ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే కందాళకు కృతజ్ఞతలు తెలిపారు.

తవ్వకం పూర్తయిన కాలువ

### రైతు పక్షపాతి కందాళ

ఎమ్మెల్యే కందాళ చొరవతో సాగునీటి సమస్య పరిష్కారమైంది. నిర్వాసిత రైతులకు న్యాయం జరిగింది. కాలువలు తవ్వితే ఆరేళ్ల క్రితమే తమ గ్రామాలకు సాగునీరందేది. ఈ సమస్యను గత పాలకులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చినప్పటికీ పరిష్కారం కాలేదు.

**–బానోత్ భిక్షంనాయక్,**
**రైతు, గుర్వాయిగూడెం తండా**

### కందాళకు రుణపడి ఉంటాం

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూనిర్వాసితుల పరిహారం సమస్యను పరిష్కరించి, మా గ్రామాలకు సాగునీటి సరఫరాకు ఉన్న ఆటంకాలను తొలగించిన ఎమ్మెల్యే కందాళకు రుణపడి ఉంటాం. కందాళ కృషితో తమ గ్రామాల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.

**– చాట్ల పరుశురామ్, గట్టుసింగారం**

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds**

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

**PLOT FOR SALE**

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం